ఆర్‌బిఐ/2006-2007/315

ఆర్‌పిసిడి. సిఐ. ఆర్ఎఫ్. బిసి. నెం. 67/07.02.01/2006-07

ఏప్రిల్ 9, 2007

అన్ని రాష్ట్ర మరియు కేంద్ర సహకార బ్యాంకులు

ఆర్యా,

**సమీప రూపాయి విలువకు వ్యవహారాలను పూర్ణాంకానికి సవరించడం**

జనవరి 1, 1991 నాటి సర్క్యులర్ ఆర్‌పిసిడి.నెం.ఆర్ఎఫ్.బిసి.68/2.1-90-91 తేది. జనవరి 1, 1991 మాచే జారీ చేయబడిన ద్వారా పేర్కొన్న నిబంధనల ప్రకారం అన్ని వ్యవహారాలలో డిపాజిట్లపై వడ్డీ చెల్లింపు/అప్పులపై వడ్డీ వసూలు అంశాలతో సహా, ఆయా మొత్తాలను, సమీప రూపాయి విలువకు పూర్ణాంక సవరణ చేయవలసిందిగా సూచించడమైంది. అనగా, 50 పైసలు మరియు అంతకంటే ఎక్కువ విలువ కలిగి ఉన్న భిన్న సంఖ్యను తదుపరి రూపాయికి పూర్ణాంక సవరణ చేయవలసిందిగాను మరియు 50 పైసల కంటే తక్కువ విలువ ఉన్నట్లయితే, వదిలివేయాలనీ బ్యాంకులకు సూచనలివ్వడమైనది. అయితే, ఖాతాదారులు జారీ చేసిన చెక్కులలో భిన్నాంకాలు ఉన్నట్లయితే సదరు చెక్కులను తిరస్కరించడం లేదా అనాదరణ చేయడం వంటి పనులను చేయరాదని బ్యాంకులకు సూచిస్తున్నాము.

2. ఇటీవల గుజరాత్‌లోని అహ్మదాబాద్ కోర్టుకు వచ్చిన ఒక కేసులో ప్రభుత్వ ఖాతాకు జమ చేసేందుకై సమర్పించబడిన ఒక డ్రాఫ్టు రూపాయి యొక్క భిన్నాంకంతో ఉన్నదనే నెపంతో ఒక బ్యాంకు డ్రాఫ్టును తిరస్కరించందన్న అభియోగం చేయబడింది. ఈ విషయాన్ని గుజరాత్ హై కోర్టు తీవ్రమైనదిగా పరిగణించి, పై పేరాలో పేర్కొన్న అంశాల దృష్ట్యా, చట్టంలో నిర్దేశించిన ప్రకారం తగిన చర్యలను వెంటనే చేపట్టవలసిందిగా భారతీయ రిజర్వు బ్యాంకును నిర్దేశించింది. అంతేకాక, చిల్లరతో కూడుకొని ఉన్న చెక్కులను స్వీకరించరాదని అంతర్గతంగా సర్క్యులర్లను జారీ చేసిన అన్ని బ్యాంకులకు, అవసరమైన పక్షంలో ఈ మేరకు తాజాగా నోటిఫికేషన్లు/సూచనలు జారీ చేయవలసిందిగా కూడా కోరింది. మరియు చిల్లర పైసలను వ్రాసి ఉన్న చెక్కులు, డ్రాఫ్టుల స్వీకరణను తిరస్కరించిన వ్యక్తులపై కఠిన చర్యలను తీసుకోవాలని కూడా సూచించడమైంది. కాబట్టి క్లైయింట్లతో కూడిన ముఖ విలువను కలిగి ఉన్న జారీ చేసిన, చిల్లర పైసల చెక్కులు, డ్రాఫ్టులను సిబ్బంది తిరస్కరించడం లేదా అనాదరణ చేయకుండా బ్యాంకులు చూసుకోవలసి ఉంది. ఈ విషయంలో బ్యాంకులు అనుసరిస్తున్న విధానాన్ని సమీక్షించి ఆ మేరకు అంతర్గత సర్క్యులర్లను జారీ చేసి సంబంధిత సిబ్బందికి ఈ

అంశం పట్ల పూర్తి అవగాహన కలిగేవిధంగా ఈ ఆదేశాలను పాటించినట్లయితే, సాధారణ ప్రజలు ఇబ్బంది పడకుండా ఉంటారు. చిల్లర పైసలతో జారీ చేసిన చెక్కులు/డ్రాఫ్టులను స్వీకరించడానికి సిబ్బంది తిరస్కరించినట్లుగా ఋజువు కాబడిన పక్షంలో సంబంధిత సిబ్బంది పై బ్యాంకులు తగు చర్యలను చేపట్టాలి.

3. ఏ బ్యాంకు అయినా పైన తెలిపిన ఆదేశాలను ఖాతరు చేయనట్లయితే బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని అంశాల ప్రకారం శిక్షార్హులను చేయడం జరుగుతుంది.

4. మా యొక్క ప్రాంతీయ కార్యాలయానికి ఈ లేఖ అందినట్లుగా తెలియపరచండి.

మీ విశ్వాసపాత్రుడు

(కె. భట్టాచార్య)

జనరల్ మేనేజర్